# షాపులను వినియోగదారులకు, షాపులో పనిచేసే వాళ్లకు సురక్షితంగా ఎలా ఉంచాలి?

Indian Scientists' Response to COVID-19

సంస్థ యొక్క పేరు: COVID-19 : భారతీయ వైజ్ఞానికుల ప్రతిస్పందన
https://indscicov.in/

IndiSciCovid



**ఉపోద్ఘాతం:**

ఆవశ్యక సేవలైన కిరాణ షాపులు, మందులమ్మే షాపులు లాక్డౌన్లో తెరిచే ఉంచాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసారు. ఇలాంటి షాపులలో చాల మంది జనాభా వచ్చిపోతుంటారు కాబట్టి వాటిలో కోవిడ్ జబ్బు వ్యాపించడానికి చాల ఆస్కారాలున్నాయి. ఉపరితలాలను శుభ్రంగా ఉంచడం, సామజిక దూరాన్ని పాటించడం, చేతులు కడుక్కోవటం లాంటివి కాకుండా, ఆవశ్యక సేవలందజేసే ఉద్యోగిగా మీరు కొన్ని ప్రత్యేక శ్రద్ధలు తీసుకోవాలి. ఈ శ్రద్ధలు తీసుకోవడం వల్ల, మీరేకాదు, మీ సహఉద్యోగులు, మీ కుటుంబ సభ్యులు కూడా సురక్షితంగా ఉండడమే కాదు, మీరు ప్రజలకు నిత్యావసర వస్తువులను సరఫరా చేయడం కూడా కుదురుతుంది.

**షాపు ఓనర్లకు మార్గదర్శక సూత్రాలు:**

ఈ కోవిడ్ మహమ్మారి సమయంలో, తరచుగా చేతులు కడుక్కోవటం, చేతులను ముఖానికి దూరంగా ఉంచడం లాంటి సూచనలు అందరు పాటించాలి, ముఖ్యంగా షాపులలో పనిచేసే ఉద్యోగులు. కస్టమర్లతో మాట్లాడేటప్పుడు, ముఖంపైన మాస్కు వేసుకోవడం మంచి విషయంగా సూచించబడింది. కొంతమంది ఎక్కువ జాగరూకతతో మాస్కుతో పాటు దుస్తులపై ఏప్రన్లను, చేతితొడుగులు కూడా వాడవచ్చు,



మీరు ఒక వేళ ప్యాకెట్లో లేని వస్తువులు, అంటే రేషన్ దుకాణం మాదిరిగా, అమ్ముతూ ఉంటే ఒక పొడవాటి గొట్టాన్ని మధ్యలో కొద్దిగా వంచి ఆ వస్తువులను ఆ గొట్టం ద్వారా కస్టమర్లకు అందించేలా చూడండి. ఈ విధంగా చేస్తే, సామజిక దూరం పాటించటం తప్పకుండగా కుదురుతుంది.

**మీరు అనారోగ్యంతో ఉంటె:**



మీలో కానీ, మీతో పనిచేసే వాళ్లులో కోవిడ్-19 లక్షణాలైన దగ్గు, జ్వరం లాంటివి కనిపిస్తే, పని మానుకుని, సెలవు తీసుకుని ఇంటిదగ్గరే ఉండండి. అసలు చెప్పాలంటే, మీ యజమానులు మీకు జీతంతో సెలవునివ్వాలి. ఇలా చేస్తే, ఉద్యోగులు బాగుపడడమే కాదు, ముఖ్యంగా ఈ జబ్బు లక్షణాలు ఉద్యోగులనుండి, కస్టమర్లకు సోకకుండా నివారించవచ్చు కూడా!

**వ్యక్తిగత/ఇంటి పరిశుభ్రత:**

మీరు ఇంటికి రాగానే, సబ్బుతో స్నానం చేయాలి. అలా చేస్తే, ఒకవేళ రోజులో కోవిడ్ వైరస్ మీమీద కానీ పడిఉంటే, అది మీనుండి, మీ కుటుంబ సభ్యులకు సోకకుండా ఉంటుంది. మీరు రోజంతా వేసుకున్న బట్టలను వాటికోసమే నియమించబడిన వేరే బక్కెట్లో వదిలిపేయండి. కుదిరితే, అప్పుడే, వాటిని సబ్బు నీళ్లలో ఉదికేయండి.



**సామానులు విక్రయించడం మరియు వచ్చిన సామానులను తీసుకోవడం:**

ప్రతి ఒక్కరు ప్రజల మధ్యలో ఉన్నప్పుడు సామజిక దూరం పాటించాలి. టోకు బజారులలో షాపు ఓనర్లు సామానులు కొనుగోలు చేసేటప్పుడు వరుసగా

నిలబడి ఉండడానికి  ఏర్పాటులు చెయ్యాలి. బయట ఉన్నప్పుడు మీరు ముఖంపైన మాస్కు వేసుకోనే అలవాటు చేసుకోండి. అలాగే తిరిగి వచ్చినతరువాత చేతులు శుభ్రంగా కడుక్కోండి. కుదిరితే డబ్బులు ఆన్లైన్ లో చెల్లించండి. మీ షాపుకు వచ్చిన సామానుల డబ్బాలను తీసుకునేటప్పుడు, ఆ డబ్బాలని  బయటే ఉంచి, వాటిలో నుంచి సామానులు జాగ్రత్తగా తీసి లోపలకు తీసుకురండి. కుదిరితే సామానులు తీసె ముందు, సబ్బు నీటిలో ముంచిన ఒక బట్టతో తుడిచి అప్పుడు తెరవండి.



**సామానులను నిల్వ ఉంచడం:**



మూతలేని లేదా కప్పి ఉంచని సరుకులను (బియ్యం, పప్పు దినుసులు ముఖ్యంగా) మూతవేసి ఉన్న జాడీలో లేదా డబ్బాల్లో ఉంచండి. వాడిన తరువాత ఈ జాడీలను సోపు అద్దిన గుడ్డతో తుడవండి. తెరవని లేదా మూతవేయబడిన సరుకులను (బాక్సుల్లో ఉంచబడిన సరుకులు, సీసాలు మొదలైనవి) వైరస్ అంటుకునే ప్రమాదం తక్కువగా ఉంటుంది అందువల్ల ఈ బాక్సులను దూరంగా అరలలో (షెల్ఫులో) ఉంచండి. కాయగూరలను మరియు పండ్లను బయటనే ఉంచవచ్చు, అయితే కాయగూరలను, పండ్లను కొనుగోలు చేసి ఇంటికి వచ్చాక శుభ్రంగా కడిగి ఆ తర్వాత నిల్వచేయండి. మీరు కాయగూరలను, పండ్లను అమ్ముతున్నట్లైతే    గనుక మీ కస్టమర్లను కొనే వస్తువులని మాత్రమే తాకనివ్వండి, కేవలం తాకి తెలుసుకోవటానికి అనుమతించకండి.

**సామానులు  అమ్మడం :**

ప్రతి ఒక్కరు బయటకు వెళ్లేటప్పుడు గుడ్డ మాస్కులు కానీ, పొరలున్న ఏ ముఖవస్త్రాన్ని గాని  తప్పని సరిగా ధరించాలి. షాపు ఓనర్లు తమ కస్టమర్లను అలాంటి మాస్కులు వేసుకోవాలని ధృడంగా చెప్పాలి. మీరు మా వెబ్సైట్ నుండి మేము తయారుచేసిన  ప్రకటన పత్రాలను  ప్రింట్ చేసి, మీ షాపు తలుపు దగ్గర  పెట్టవచ్చు. ఆలా పెట్టటం వల్ల కస్టమర్లకు మాస్కులు ధరించాలని చెప్పటమే కాదు, అవి వారు ఎందుకు ధరించాలో కూడా వివరించవచ్చు. మీ షాపు యొక్క పరిమాణము బట్టి, మీరు ఈ  క్రింది మూడింటిలో ఎదో ఒకటి పాటించవచ్చు:

**ఆప్షను 1 (చిన్న షాపులు):**

మీరు మీ కస్టమర్లకు షాపు తలుపు దగ్గరే సామానులు ఇవ్వొచ్చు, వారు లోపలకు రాకుండగా.  కావలసిన వస్తువుల జాబితాను ఇంటిదగ్గరే తయారు చేసుకుని రమ్మని చెప్పండి. ఆలా చేస్తే సరుకులు విక్రయించడం తొందరగా, సులభంగా ముగించవచ్చు అని వివరించండి.

**ఆప్షను 2 (పెద్ద  షాపులు):**



షాపులో వచ్చేవారందరిని, చేతులు శుభ్రం చేసుకోమని చెప్పండి. తలుపు దగ్గర, కుదిరితే, ఒక వ్యాష్ బేసిన్ ను, ప్రక్కనే చేతులు పొడిగా తుడుచుకోడానికి కొన్ని కాగితపు న్యాప్కిన్స్ కూడా పెట్టండి. వాడిన న్యాప్కిన్స్ ను జాగ్రత్తగా పడవేయటానికి ఒక ప్రత్యేక చెత్తకుండీని ఏర్పాటు చేయండి. కుదిరితే,ఆల్కహాల్ ఉన్న చేతి శానిటైజర్ ( కనీసం, 60% ఆల్కహాల్ మాత్రం ఉండాలి) ఒకటి తలుపు దగ్గర పెట్టండి. షాపు తలుపులు ఎంత కుదిరితే అంత వెడల్పుగా  తీసి ఉంచండి. దానివల్ల కస్టమర్లు తలుపులను ముట్టుకోకుండగా షాపులోకి, బయటకి రావొచ్చు, పోవచ్చు! ఒకవేళ షాపులో కిటికీలు ఉంటె బాగా గాలి ఆడటానికి వాటిని ఎల్లప్పుడూ తెరిచే ఉంచండి. ఒకేసారి షాపులో ఎంతమంది కస్టమర్లు ఉండాలో నిర్ణయించుకుని, అంతేమందిని లోపలకు రానియ్యండి. ఆ సంఖ్య మీ షాపు పరిమితం బట్టి,  1-2 మీటర్ల సామజిక దూరం పాటించడం కుదిరేలా ఉండాలి.

**ఆప్షను 3 (టోకు/హోలెసెల్ మండిలు)**

టోకు లేదా హోలెసెల్ మండిలలో వైరస్ కు లభించే ఉపరితలాలు కొద్దిగానే ఉంటాయి. కానీ ఇక్కడ కూడా 1-2 మీటర్ల సామజిక దూరం పాటించాలి. పరిసరాలను శుభ్రంగా చెత్త చెదారం లేకుండగా ఉంచుకోవాలి. షాపు మూసే సమయంలో చేరుకున్న చెత్తనంతా ఒక డబ్బాలో వేసి, జాగ్రత్తగా ఎక్కడ పారవేయాలో అక్కడ పారవేయండి.

**వరుసలో (క్యూలో) నిలుచున్నప్పుడు:**



మీ కస్టమర్ల కు మీరు మీ సేవలు అందిస్తున్నప్పుడు సమయం పట్టవచ్చు. ఇలాంటి సందర్భాల్లో క్యూలో నిల్చొని ఉన్న వారిని 1-2మీటర్ల దూరాన్ని పాటించమని చెప్పండి. ఇందుకు వీలుగా, మీ షాపు బయట 1-2 మీటర్ల దూరంలో వృత్తాలను గీసి మీ కస్టమర్లను అందులో నిలిచి ఉండమని చెప్పండి.

మీరు మీ షాపుని రాత్రి మూసేముందు, సోపు నీరు లేదా 1:10 నిష్పత్తిలో నీటిలో కలిపిన బ్లీచింగ్ పౌడర్ను ఉపయోగించి మీ షాపులోని వివిధ ఉపరితలాలన్నింటినీ (హేండిల్ లు, మూతలు, నగదు పెట్టెలు మొదలైనవి) శుభ్రం చేయండి. వీటితోపాటు మీరు తరచుగా తాకే వస్తువులను, ఉపరితలాలను (కుళాయిలు, తలుపులు, తాళాలు మరియు బాత్రూంలో తరచుగా తాకే మీటలను) శుభ్రం చేయడం మర్చిపోకండి. మీరు చేతులు కడుక్కునే వాష్ బేసిన్ ను మరియు టాయిలెట్ ను సోపు నీటితో లేదా, 1% బ్లీచ్ కలిగిన క్రిమిసం హారక నీటితో రోజులో పలుమార్లు తుడవండి.



పునర్వినియోగించగల టోపీలను, మాస్కులను మరియు ఏప్రన్ లను వేరుగా డిటర్జెంటుతో శుభ్రం చేయండి. మీ షాపులో గానీ ఆఫీసులో గానీ పనిచేసే వ్యక్తులకు, ప్రతి రోజూ క్రొత్త, శుభ్రమైన చేతి తొడుగులు మరియు మాస్కులను అందజేయండి. ఒకసారి ఉపయోగించి పారవేయవలసి వచ్చిన మాస్కులు, టోపీలు, ఏప్రన్లను జాగ్రత్తగా పారవేయండి మరియు పారవేసేముందు ఈ వస్తువులను మీ ఇంటిలో వాడే బ్లీచ్ తో (1:10 నీటి నిష్పత్తిలో తయారు చేసిన ద్రవం) శుభ్రంచేసి ఆ తరువాత వాటిని కాల్చడం కానీ భూమిలో లోతుగా పాతి పెట్టటం కానీ చేయండి.



**నగదు లావా-దేవీలు:**

తరచుగా నాణేలను, కరెన్సీ నోట్లను తాకుతున్నట్లైతే, మీరు ప్రత్యేక జాగ్రత్తలు పాటిస్తూ వైరస్ మీ నగదు లావాదేవీల వల్ల వ్యాప్తి చెందకుండా నియంత్రించాలి. కుదిరితే మీరు చేతి తొడుగులు ధరించి మీ నగదు లావా దేవీలను నడపండి. మీరు నగదును వేరుగా ఉంచిన పెట్టెలో మాత్రమే ఉంచి, ప్రతిరోజూ మీరు షాపును మూసే ముందు ఆ పెట్టెను సోపు నీటితో శుభ్రం చేయండి. కుదిరినంత వరకూ ఆన్ లైన్ పేమెంట్ సేవలను వినియోగించండి మరియు డిజిటల్ పేమెంట్లను వినియోగించేలా మీ తోటివారిని ప్రోత్సహించండి. ఇంకా వీలైతే, షాపులో కేవలం ఒక్కరు మాత్రమే నగదు లావా దేవీలు చేసేలా ఏర్పాట్లు చేయండి మరియు ఈ వ్యక్తి నగదు పెట్టెను కాకుండా వేరే ఏ ఉపరితలాన్ని తాకనివ్వకుండా జాగ్రత్త వహించండి. తరచుగా మీ చేతులను శుభ్రం చేసుకుంటూ మరియు చేతి తొడుగులు ధరించి మీ లావా దేవీలను జరపండి. ఇక్కడ జాగ్రత్తగా గుర్తించుకోవాల్సిన విషయం, ఒక పనికి మీరు ఉపయోగించిన చేతి తొడుగులను వేరే పనులకు అస్సలు ఉపయోగించకండి.

**ఇంటి డెలివరీలు:**

మీరు డెలివరీ చేస్తున్న ఇంటిలోనికి వెళ్ళకుండా బయటే నిలబడండి. మీరు డెలివరీ చేస్తున్న వస్తువులను/పదర్థాలను ఒక శుభ్రపరచిన పెట్టెలో ఉంచి, ఆ పెట్టెను మీ కస్టమర్లు సులువుగా తీసుకునేలా ఇంటి బయటే ఉంచండి. అలాగే మీరు కస్టమర్ల నుంచి నగదును స్వీకరిస్తున్నప్పుడు, వారిని నగదును ఒక సంచి లేదా, పెట్టెలో జాగ్రత్తగా వేయమని/ఉంచమని అడగండి. మీరు మిగులు చిల్లర కస్టమర్లకు తిరిగి ఇస్తున్నప్పుడు కూడా ఇదే పద్ధతిని పాటించండి.






**షాపు ఓనర్లకు కొన్ని సాధారణ మార్గదర్శకాలు:**

- వీలైనన్ని సార్లు మీ చేతులను తరచుగా శుభ్రం చేసుకోండి
- మీ మొహాన్ని చేతులతో తాకకుండా ఉండటానికి ప్రయత్నించండి
- మీ మొహానికి మాస్కును తప్పకుండా ధరించండి
- సోపు నీరు లేదా 1:10 నీటి నిష్పత్తిలో కలిపిన నీరు-బ్లీచ్ మిశ్రమం వాడి మీ ఇంట్లో ఉన్న అన్ని ఉపరితలాలను శుభ్రం చేయండి
- పునర్వినియోగించగల టోపీలను, మాస్కులను మరియు ఏప్రన్లను మీ మిగితా బట్టలనుంచి వేరుచేసి, విడిగా డిటర్జెంటుతో శుభ్రం చేయండి




**ఆరోగ్యం బాగాలేక పోతే అస్సలు పనికి వెళ్ళకండి:**

- ఒక వేళ బయటకి వెళ్ళినట్టైతే గనక ఇంటికి తిరిగి రాగానే వెంటనే సోపుతో స్నానం చేయండి
- రోజు వేసుకునే దుస్తులను, మీరు పనికి/ఆఫీసుకి వేసుకెళ్ళే దుస్తులనుంచి వేరు చేసి విడిగా శుభ్రం చేయండి

**మీ షాపుకి సరుకులు కొనేటప్పుడు లేదా వచ్చిన డెలివరీ స్వీకరించేటప్పుడు:**

- కుదిరినంత వరకు డెలివరీలను మీ షాపు బయటనే స్వీకరించండి
- డెలివరీ ద్వారా వచ్చిన పెట్టెలను సోపు నీటితో గానీ, బ్లీచ్ తో గాని శుభ్రం చేయండి
- పెట్టెలను, డబ్బాలను బయటనే తెరిచి సామన్లను/సరుకులను షాపులోకి తీసుకెళ్ళండి

**సామన్లను/సరుకులను నిల్వ ఉంచేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు:**

- విడిగా లభించే/కొనుగోలు చేసే సరుకులను (బియ్యం, పప్పు దినుసులు మొదలైనవి) తప్పకుండా మూతవేసిన పెట్టెల్లో భద్రపరచండి
- నిల్వచేయడానికి ఉపయోగించిన పెట్టెలను శుభ్రంగా తుడిచిన తరువాతే భద్రపరచండి
- కాయగూరలను, పండ్లను బయటే ఉంచవచ్చు, ఇందు వల్ల ఎటువంటి హాని ఉండదు

సరుకులను అమ్మేటప్పుడు:

- ఒక వేళ మీది చిన్న దుకాణం అయితే గనక, మీ కస్టమర్లను షాపు బయట/ద్వారం వద్దే ఉంచి మీ సేవలు అందించండి
- ఒక వేళ మీ షాపు పెద్దదైతే గనక, మీ కస్టమర్లకు చేతులను బయటే శుభ్రం చేసుకొని లోపలికి రావాలి అని తెలియజేయండి. అలాగే ఏ సమయంలోనైనా, పరిమితమైన సంఖ్యలో మాత్రమే కస్టమర్లను లోనికి అనుమతించండి
- మీరు మీ వ్యాపారాన్ని బయట జరుపుతున్నట్టైతే గనక, మీ కస్టమర్లని 1-2 మీటర్ల దూరాన్ని పాటించేలా ప్రోత్సహించండి
- మీ షాపు బయట 1-2 మీటర్ల దూరంలో, కస్టమర్లు నిలబడడానికి వీలుగా వృత్తాలను గీయండి



**లావా-దేవీలు:**

- కరెన్సీ నోట్లను, నాణేలను వేరుగా ఉంచిన ఒక పెట్టెలో ఉంచి, ఆ పెట్టెను ప్రతి రోజు సోపు నీటితో శుభ్రం చేయండి
- కరెన్సీని ముట్టుకున్న తర్వాత, ఖచ్చితంగా చేతులను శుభ్రం చేసుకోండి
- వీలైతే, షాపులో కేవలం ఒక్కరు మాత్రమే నగదు లావా దేవీలు చేసేలా ఏర్పాట్లు చేయండి. అలాగే వీలైనంత వరకు డిజిటల్ పేమెంట్లను ప్రోత్సహించండి

ఇంటి డెలివరీలు:

- మీరు డెలివరీ చేస్తున్న ఇంటిలోనికి వెళ్ళకుండా బయటే నిలబడండి. మీరు డెలివరీ చేస్తున్న వస్తువులను/పదర్థాలను ఒక శుభ్రపరచిన పెట్టెలో ఉంచి, ఆ పెట్టెను మీ కస్టమర్లు సులువుగా తీసుకునేలా ఇంటి బయటే ఉంచండి.
- మీరు కస్టమర్ల నుంచి నగదును స్వీకరిస్తున్నప్పుడు, వారిని నగదును ఒక సంచి లేదా, పెట్టెలో జాగ్రత్తగా వేయమని/ఉంచమని అడగండి.
- వెంటనే చేతులు శుభ్రం చేసుకొగలిగితే తప్ప, కరెన్సీని చేతితో తాకకండి

శాస్త్రీయ ఖచ్చితత్వం కోసం అన్ని ప్రయత్నాలు చేయడం జరిగింది. అయిననూ, ఏవైనా దోషాలు కనుగొనబడినచో, ఇక్కడ ఉంచిన ఈమెయిల్ ద్వారా దయచేసి మా దృష్టికి తీసుకురాగలరు : indscicov@gmail.com.